అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 డిసెంబర్ 2024 పేజీలు : 04

అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి క్షమాపణ చెప్పిన జెసి ప్రభాకర్ రెడ్డి

- సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కోసం వెనక్కు తగ్గుతున్నా - యాస్ కాంట్రాక్టు ఎవరికైనా ఇక ఇచ్చుకోవచ్చు - నిలిపిన చోటే మా లారీలు అక్కడే ఉన్నాయి - పోలీసు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు.. - వైసిపి ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ - నా మీద ఉన్న ఎఫ్ఐఆర్‌లు ఎవరిపైనా లేవు -తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి వెల్లడి

అనంతపురం, డిసెంబర్ 27, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లా తాడపత్రి లో ఉన్న ఆల్ట్రాటిక్ సిమెంట్ ఫ్యాక్టరీకి యాష్ తోలే వివాదానికి తెరచూపుతూ అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్పందించారు. అల్ట్రాటెక్ సిమెంట్ లో పనిచేసే ఉద్యోగస్తులను దృష్టిలో ఉంచుకొని ఒక మెట్టు కిందికి దిగుతున్నానని, అల్ట్రాటెక్ సిమెంట్ కు యాస్ ను లారీల ద్వారా సరఫరా చేసే కాంట్రాక్టును ఆసంస్థను ఎవరికైనా ఇచ్చుకోవచ్చు అని, గత కొంతకాలంగా జరిగిన పరిణామాల దృష్టిలో ఉంచుకొని అల్ట్రాటెక్ సంస్థకు నా నా ఇద్దరి కుమారులు, నా సతీమణి ఉమా విజ్ఞప్తి మేరకు క్షమాపణ చెప్తున్నానని టిడిపి నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు.. భయపడి క్షమాపణ చెప్పలేదని,, సంస్థలో పనిచేసే ఉద్యోగస్తులు, తాడపత్రి ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అనంతపురంలో లక్ష్మీ నగర్ లో ఉన్న తన నివాసంలో శుక్రవారం జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ తఐదేళ్లు తాడపత్రి నియోజకవర్గ అబివృద్ధి కోసం కష్టపడ్డాను.పొగురు ..., ఫ్రిస్టేజ్‌వాళ్ల అనినేను అన్ని పొగొట్టుకున్నాను. గత ఐదేళ్లు చాలా నష్టపోయాను. డబ్బులు కోసం పాలిటిక్స్‌లో వచ్చారాఅని కొందరు అంటున్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్ రెడ్డి, వైసిపి ప్రభుత్వంలో తనపై పెట్టిన కేసుల గురించి చూపిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అరాచకాల వల్ల 125 బస్సులు పొగొట్టుకున్నాను..ఆల్ ఇండియా పర్మిట్ తో అన్ని చోట్లా బస్సులు నడిపాను. అయినా ఇబ్బందులు పెట్టారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాకు చీము రక్తమే ఎక్కువ ఉంది...ఎవరికీ తలవొచ్చాం. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి యాస్‌ను లారీలుద్వారా తోలే సమ యంలో అడ్డంకులపై పోలీసు ఉన్నతాధికారులకు ఎన్నోలేఖలురాశాం. నాలారీలు అడ్డాలు పగులగొ ట్టారు..అయిన పోలీస్ అధికారులు పట్టికోలేదు అని మాజీఎమ్మెల్యే జేసీప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. నీ పట్టింపులు వాళ్ల సిమెంట్ పరిశ్రమ పై ఆధారపడి ఉన్న వాళ్లు ఇబ్బందులు పడుతున్నారని నాతో నా కుటుంబ సభ్యులు చెప్పారని ఆయన వివరించారు.సిమెంట్ ఫ్యాక్టరీ మీద ఆధారపడి 30 వేలు మంది ఉన్నారు.ఫ్లయాష్ విషయంలో జరిగిన విషయాలను ఉన్నతాధికారులకు లేఖ ద్వారా తెలియజేశాను. డీఐజీలు, ఎస్పీ ల దృష్టికి పరిస్థితులు తీసుకెళ్లాను. అయినా పట్టించుకోలేదు ఆయన చెప్పారు.. ఈ నేపథ్యంలో సిమెంట్ పరిశ్రమ ఉద్యోగులకు మేలు దృష్టిలో

మిగతా 3 లో...

బత్తలపల్లిలో మాజీ సీఎంకు ఘనస్వాగతం

టోల్ ప్లాజా వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ సీఎం వైయస్ జగన్ , బత్తలపల్లి మండల రామాపురం వద్ద స్థానికులతో మాట్లాడుతున్న మాజీ సీఎం జగన్

బత్తలపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి రోడ్డు మార్గాన బెంగుళూరుకు శుక్రవారం వెలుతున్నట్లు సమాచారం అందుకున్న వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. ధర్మవరంలో జరిగిన విద్యుత్ చార్జీల బాదుడుకు నిరసన కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు చేరుకున్న పార్టీ శ్రేణులకు సమాచారం అందింది. దీంతో అప్పటికప్పుడు క్షణాల్లో బత్తలపల్లిలోని టోల్ ప్లాజా వద్దకు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున చేరుకొని జననేత రాక కోసం ఎదురుచూశారు. పార్టీశ్రేణులను నియంత్రించేందుకు నాయకులు ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కాన్వాయ్ బత్తలపల్లిలోని టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే కార్యకర్తలు కాన్వాయ్కు అడ్డుపడ్డారు. తమతో మాట్లాడాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఎం సీఎం అంటూ నినాదాలు చేయడంతో వాహనంలో నుంచి బయటకు వచ్చి జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివాదం చేశారు. ఈ సమయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జగనన్న ప్రక్కనే ఉండడంతో కార్యకర్తలు మరింత ఉత్సాహంతో రెచ్చిపోయారు. పార్టీ శ్రేణులు, ప్రజలు మాజీ ముఖ్యమంత్రికి అభివాదం చేసుకుంటూ కేరింతలు కొట్టారు. నాయకులు, కార్యకర్తలు వైఎస్ జగన్ జిందాబాద్ అంటూ కేరింతలు కొట్టడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కాన్వాయ్ నుండి సెక్యూరిటి కిందకు దూకి ప్రజలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. అయినా జగన్ ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగిపోయారు. టోల్ ప్లాజా వద్ద అడుగడుగునా వాహనానికి అడ్డుపడడంతో వాహనంలో నుంచి మూడు సార్లు బయటకు వచ్చి అభివాదం చేశారు. అంతకు ముందు మండలంలోని రామాపురం వద్ద సైతం ప్రజలు రోడ్డుపైకి చేరుకుని జగన్కు మద్దతుగా అభివాదం చేసుకుంటూ అడ్డుపడ్డారు. దీంతో ఇక్కడ వాహనం ఆపి స్థానిక నేతలతో మాట్లాడారు. జననేత ప్రజలకు అభివాదం చేసుకుంటూ వెళ్లిపోయారు. తమ జననేత రాకతో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున "బాణాసంచాలు కాలుస్తూ, పూలహారాలను, బొకేలను అందించేందుకు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిది గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి. రాంభూపాల్ రెడ్డి, ముష్నూరు నరసింహరెడ్డి డి చెర్లోపల్లి కిష్టా, సర్పంచులు రాజశేఖరెడ్డి. జయచంద్రారెడ్డి. బండి వీరనారప్ప, రాఘవంపల్లి గోపీ గంటాపురం అప్పస్వామి. బండి నాగభూషణ, సోమశేఖర్, కప్పల పెద్దప్ప, సంజీవు, శ్రీనివాసులు. వెంకటరెడ్డి, సుధాకరరెడ్డి, వీరారెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతలో ఎంతో అట్టహాసంగా పల్లె నూతన గృహ ప్రవేశం

- ఉమ్మడి జిల్లాల నుచి భారీగా తరలివచ్చిన జనం - జనసంద్రంగా మారిన పల్లె నూతన గృహ ప్రవేశ కార్యక్రమం



పల్లె నూతన గృహ ప్రవేశ కార్యక్రమ దృశ్యాలు

అనంతపురం డిసెంబర్ 27, ప్రభాత వార్త బ్యూరో

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాలల సమీపంలో అత్య ంత అద్భుతంగా,ఎంతో సుందరంగా పల్లె కుటుంబం ఆధ్వ ర్యంలో నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం అత్యంత ఆట్టహాసంగా నిర్వహించారు. అనంతపురం నగర శివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డు పక్కన ఉన్న పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతన గృహ ప్రవేశం అత్యంత వైభవంగా జరి గింది. నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుక్రవారం పుట్టపర్తి నియో జకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పి వి కే కె ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వేకువజామున నుంచి వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన గృహప్రవేశానికి అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి వేలాది మంది జనం తల్లి రావడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారి ంది. నూతన గృహప్రవేశం సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుం చి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ఎంపీలు ఇతర

మిగతా 3 లో...

పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలి

-స్టాండప్ ఇండియా కింద ఎస్‌సి, ఎస్‌టి లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలి -జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 53వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికరంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 2020-23, 2023-27 పరిశ్రమల పాలసీలో 15 యూనిట్లకు గాను 239.45 లక్షల రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్‌లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా రుణం మంజూరు అయిన యూనిట్లు అన్ని గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేవిధంగా స్టాండప్ ఇండియా కింద ఎస్‌సి, ఎస్‌టి లబ్దిదారులకు రుణం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకర్లు అందరికి తగిన సూచనలు ఇవ్వాలని, ఎల్‌డిఎంని ఆదేశించారు. ప్రైవేటు బ్యాంకులు ప్రభుత్వ స్కీమ్స్‌కు రుణాలు మంజూరు చేయడం లేదని ఆర్‌బిఐ గైడ్లైన్స్ ప్రతి బ్యాంకు పాటించాలని, ఈ విషయమై ఆయా బ్యాంకుల హెడ్ ఆఫీస్‌లకు లేఖ రాయాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల పార్కులు ఏర్పాటుకు అనువైన భూమిని గుర్తించాలని ఆదేవిధంగా పరిశ్రమలు ఏర్పాలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపిఐఐసిజెడ్ఎంని ఆదేశించారు. విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు గ్రామ సచివాలయ అధికారులు గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం కింద అర్హులైన ఎస్‌సి, ఎస్‌టి,

మిగతా 4 లో...

అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ సాక్షిగా మరుగుదొడ్ల సమస్యపై.. ఐ డోంట్ కేర్.. ఐ డోంట్ బేర్.. అని నోరు పారేసుకున్న వార్డెన్

- బిత్తర పోయిన ఏఎస్‌డబ్ల్యూ

మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎఎస్‌డబ్ల్యూఓ రెడ్డి బాలాజీ, మీడియాతో మాట్లాడుతున్న ఎఎస్‌డబ్ల్యూఓ రెడ్డి బాలాజీ

కదిరి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ అధికారి సాక్షిగా హాస్టల్‌లో నెలకొన్న సమస్యపై పాత్రికేయులు వార్డెన్‌ను ప్రశ్నించగా ఐ డోంట్ కేర్.. ఐడోంట్ బేర్ అని ఎస్సీ హాస్టల్ వార్డెన్ నోరు పారేసుకోవడంతో సంక్షేమ హాస్టల్ తనిఖీకి వచ్చిన అధికారి బిత్తర పోయారు. ఓడి చెరువు మండల కేంద్రంలో ఉన్న సాంఘీక సంక్షేమ సమీకృత భవన సముదాయంలో ఎస్సీ బాలుర హాస్టల్ నిర్వహిస్తున్నారు. వసతి గృహంలో దాదాపు 85 మంది విద్యార్థులు తలదాచుకుని తమ విద్యను అభ్యసిస్తున్నారు. విధి నిర్వాహనలో భాగంగా గురువారం రాత్రి కదిరి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి రెడ్డి బాలాజీ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ హాస్టల్‌లో అన్ని గదులను, మరుగుదొడ్లను అధికారి క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఏడాది కాలంగా హాస్టల్‌లో 20 మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అందులో 17 వరకు పని చేయకపోవడం, కేవలం 3 మాత్రమే పని చేస్తున్నాయి. విద్యార్థులు మరుగుదొడ్లు పని చేయకపోవడంతో ఉదయం లేస్తూనే కాలకృత్యాలు

మిగతా 3 లో...

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేత చేతన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపే వారిమీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేటు ట్టచెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు కలెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా మరియు మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారిపైన పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయము తో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి విద్యార్థులకు తెలియ చేయాలి. జిల్లా విద్యాధికారి ద్వారా ప్రతి పాఠశాలకు సంబంధించిన ప్రైవేట్, స్కూల్ యాజమాన్యం నిర్వహించే బస్సులలో వెనక భాగమున సీసీ కెమెరా అమర్చే విధంగా డీఈఓ ద్వారా స్కూల్ యాజమాన్యాలకి ప్రత్యేక ఆదేశాలు జారీచేయాలని తెలిపారు. స్కూల్ పిల్లల తల్లి దండ్రులచేత సమావేశం నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యం కు తెలియజేయాలన్నారు. అలాగే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యంతో మరియు ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు, సంబంధిత శాఖలుఅందరు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహనకోసంప్రత్యేకడ్రైవ్‌నునిర్వహించాలని జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కూడలిలో అవగాహన ప్లెక్సీలను ప్రదర్శించండి. జిల్లా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 31 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. వాటిలో ఎన్ హెచ్ ఏ ఐ 13 బ్లాక్ త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఎన్ హెచ్ ఆధ్వర్యంలో 10 బ్లాక్ స్పాట్స్ పనులు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన 3 బ్లాక్ స్పాట్స్ త్వరలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు జాతీయ రహదారుల కూడలిలో మరియు ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్ని చోట్ల దిది కెమెరాలు ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కదిరిమదనపల్లి జాతీయ రహదారిలో రబ్బరు పట్టీలను ఏర్పాటు చేయాలని అన్ని హైవేలకు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలనివిబీతి, అధికారులను ఆదేశించారు.రోడ్డు భద్రత కోసం ప్రతి మూడు నెలలకోసారి ర్యాలీలు మరియు అవగాహన శిబిరాలను నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎన్ హెచ్ ఏ అధికారి భరత్,దీలీబీవీ, డాక్టర్ మంజువాణి, డిఇఓ క్రిష్టప్ప, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, ఆర్ అండ్ బి ఎస్ సి సంజీవరావు, పంచాయతీరాజ్ శాఖ మురళీమోహన్,ఆర్టీసీ జనరల్ మేనేజర్ మధుసూదన్ ల తోపాటు జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అనంతలో ఘనంగా నితిన్, వెన్నెల వివాహ రిసెప్షన్ కార్యక్రమం

- భారీగా తరలి వచ్చిన నాయకులు, అధికారులు



నూతన వధువరులతో హాజరైన బంధుమిత్రులు, నాయకులు, అధికారులు, ప్రముఖులు

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా గుత్తిలో ఉన్న గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల అధినేతలు గజ్జల రఘునాథరెడ్డి-వీణా దంపతుల కుమార్తె వెన్నెల-నితిన్‌ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం శుక్రవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. అనంతపురం శివారులోని బళ్లారి రోడ్డులోగల ఎంవైఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, అధికారులు, అధ్యాపకులు హాజరై నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, ఎస్ఆర్ఐటి కాలేజీ అధినేత ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం డిప్యూటీ మేయర్ కొగటం విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఏపిపిఎస్‌సి మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, రాష్ట్ర సాంకేతిక విద్య సంస్థ మాజీ చైర్మన్ ప్రొ.హేమచంద్రారెడ్డి, ప్రముఖ న్యాయవాదులు ఐ.రవీంద్రనాథ్, మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, సిపిఐ జిల్లా నేతలు డి.జగదీష్, జాఫర్, వైసీపీ జిల్లా నేతలు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, తోపుదుర్తి కవిత, నార్పల సత్యనారాయణరెడ్డి, సిఆర్ఐటి విద్యాసంస్థల అధినేత చిరంజీవిరెడ్డి తదితర ముఖ్యులు ఎక్కువ సంఖ్యలో హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. పెళ్లి కుమార్తె వెన్నెల తాత, గేట్స్ కాలేజీ వ్యవస్థాపకులు దివంగత వికె.సుధీర్‌రెడ్డిది యాడికి మండలం వేములపాడు స్వగ్రామం కావడంతో యాడికి మండలంలోని వేములపాడు, కొట్టాలపల్లి, యాడికి నుంచి ఎక్కువ సంఖ్యలో వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి బంధుమిత్రులు హాజరై నూతన జంట నితిన్-వెన్నెలను ఆశీర్వదించారు. ఈ వివాహ రిసెప్షన్‌లో ఇతర ముఖ్యులు గేట్స్ కాలేజీ అధినేత వికె.పద్మావతి, వికె.రంగారెడ్డి, వికె.ప్రదీప్‌కుమార్ తదితరులు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు.

డి.కొండాపురంలో రెవెన్యూ సదస్సులు.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న అధికారులు.

మండల పరిధిలోని డి.కొండాపురం గ్రామంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు, ప్రజలు వలు సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఎల్‌పిఎం సబ్ డివిజన్ కొరకు 08, రాస్త కొరకు 01 మొత్తం 09దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాయదుర్గంలో వైసీపీ ఆందోళన

రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాయదుర్గంలో వైయస్ఆర్‌సిపి పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని వినాయకసర్కిల్ నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలవద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలో రాష్ట్ర ప్రజలపై దాదాపు రూ.15,485కోట్ల అధనపు భారాన్ని మోపడం దారుణమన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే నాడు చంద్రబాబునాయుడు వాటిని పగులగొట్టండి అని పిలుపునిచ్చారని, నేడు స్మార్ట్‌మీటర్లను బిగించుకోండని చెప్పడం ఎంత విడ్డూరంగా ఉందన్నారు. 200యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామని చెప్పి విద్యుత్ బిల్లులను వసూళ్లు చేస్తున్నారని గుర్తు చేశారు. డైవర్షన్ రాజకీయాలను చేస్తూ ప్రజలను ప్రక్కదారి పట్టించేందుకు టిడిపి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గౌని ఉపేంద్రరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, వార్డు మెంబర్లు, ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలి

-సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ డిమాండ్.

డి.హిరేహాళ్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్.

ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ మీద చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎన్ లోకేష్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నుకోబడిన ఒక కేంద్రమంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ను, భారత రాజ్యాంగాన్ని అభిమానించే రాజకీయ పార్టీలను, ప్రజలను ఎగతాళి చేస్తూ అంబేద్కర్ పై అవమానకర వాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అమిత్‌షా చేసిన వాఖ్యలను సిపిఎం పార్టీతో సహా దేశం యావత్తు తీవ్రంగా ఖండిస్తుందని అయిన అమితిషా మోడీ మాత్రం ఏమీ పట్టినట్లుగా డాక్టర్ బాబా సాహెబ్‌అంబేద్కర్ పై అమితిషా చేసిన వాఖ్యలు పట్ల ఏమాత్రం పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం ఓ వైపు రాజ్యాంగం గురించి నిత్యం జపం చేస్తూ మరోవైపు అదే రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే వామపక్ష పార్టీలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి చేసిన అవమానకర వాఖ్యలను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 30న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అభ్యుదయ, వామపక్ష అభిమానులు, సామాజిక సంఘాల నాయకులు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని, భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతిఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని భారతరాజ్యాంగంపై జరుగుతున్న ధాడిని తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు.

పల్లెల్లో అట్టహాసంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

శెట్టూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కంబాలపల్లి, యర్రబోరె పల్లి, విఐ లక్ష్మంపల్లి జిపి గ్రామాల్లో అట్టహాసంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపిపి చిత్తప్ప, బుస్వామి, మేటి వీరాంజినేయులు, మారుతి, హరికృష్ణ, పెద్దన్న, రాధాకృష్ణ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు వల్ల కలిగే ఉపయోగాలు తదితర వాటిని ప్రజలకు వివరిస్తున్నామని, స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు తీసుకుంటున్నారన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పనులు షురూ..

కుందుర్పి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు పనులు చేస్తున్న దృశ్యం

కుందుర్పి మండల కేంద్రంలో ఇండియన్ పెట్రోల్ బంక్‌కు కళ్యాణదుర్గం మెయిన్ రోడ్డు, మహంతపురం రోడ్డు సెంటర్ భాగంలో నందమూరి తారకరామారావు విగ్రహం ప్రతిష్ట కోసం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు క ఉందుర్పి టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ విగ్రహం పెట్టడానికి పనులు మొదలు పెట్టారు. అతి తొందరలోనే విగ్రహాన్ని పెడతామని టిడిపి కార్యకర్తలు తెలిపారు.

బిటిపి ఆయకట్టు సమావేశం సభ స్థలాన్ని పరిశీలిస్తున్న కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 27 ప్రభాతవార్త

కార్యక్రమం దృశ్యం

మండలంలోని భైరవానీ తిప్ప ప్రాజెక్ట్ వద్ద కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు టీడీపీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కురు గౌ బీటీపీ ప్రాజెక్టు వైస్ చైర్మన్ సుభాన్ టీడీపీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం 10 గంటలకు భైరవానితిప్ప ప్రాజెక్టు ఆయకట్టు సమావేశానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు హాజరవుతారని టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. కావున భైరవానితిప్ప ప్రాజెక్టు రైతులు, బ్రహ్మసముద్రం మండలం, గుమ్మఘట్ట మండలం ప్రజలు, బిటిపి ఆయకట్టు సభ్యులు , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు ఎం నరసింహులు, మాజీ సర్పంచ్ రామచంద్రప్ప, టీసీ మెంబర్ డి శ్రీరాము రెడ్డి,నాగేంద్ర, నాగేంద్రప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ పద్మనాభ, వన్నూరు స్వామి, తిప్పేస్వామి,లోకేష్, నాగేంద్ర, మంజునాథ్,వేపుల పర్తి ధనుంజయ, శివలింగప్ప, వెంకటేష్ లు,టీసీ మెంబర్ రామూర్తి, కాల్వ ప్రెసిడెంట్ గోవిందు, జెసిబి ఎర్రిస్వామి, బ్రహ్మసముద్రం మాజీ వైస్ సర్పంచ్ పరమేష్, బ్రహ్మసముద్రం మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన, ర్యాలీలు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సంవత్సరం సృష్టించి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎన్నికలవేళ గొప్పలు చెప్పిన చంద్రబాబు విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యులపై పెనుభారం మోపారని సంపద సృష్టించడం అంటే ధరలు పెంచడమేనా అంటూ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య , వైకాపా నేత ఉమామహేశ్వర నాయుడు ఎద్దేవా చేశారు. శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కళ్యాణదుర్గం పట్టణంలో భారీఎత్తున నిరసనర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంనుండి ఊరేగింపు జరుపుతూ విద్యుత్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నాచేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త తలారి ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యుత్‌ఛార్జీలు తగ్గిస్తామంటూ ప్రజలనుబురిడీకొట్టించి అబద్దాలహామీలతో అధికారంచేపట్టారని దుయ్యబట్టారు. సూపర్‌సిక్స్ హామీలు అంటూ సూపర్ మోసాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రజలతో కలసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని, ప్రజల సంరక్షణ ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని విద్యుత్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మహిళా నాయకురాలు చందన శివాజీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రఘునాథ రెడ్డి, నారాయణపురం వెంకటేశులు, జడ్పిటిసి మంజునాథ్, దొడగట్ట నారాయణ, తలారి సత్తి, నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 27 (ప్రభాత వార్త)

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున

పట్టణంలోని ఆర్ అండ్‌బిఅతిథి గృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నుకోబడిన ఒక కేంద్రమంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ను, భారత రాజ్యాంగాన్ని అభిమానించే రాజకీయ పార్టీలను ప్రజలను ఎగతాళి చేస్తూ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సిపిఎం పార్టీతో సహా దేశం యావత్తు తీవ్రంగా ఖండిస్తున్నదని, అయినా అమిత్ షా, మోడీ మాత్రం ఏమి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని, పైగా ప్రధాని మోడీ అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తూ మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం ఓవైపు రాజ్యాంగం గురించి నిత్యం జపం చేస్తూ మరోవైపు అదే రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే వామపక్ష పార్టీలు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిపై కేంద్రహోంమంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యల ను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 30నదేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అభ్యుదయ, వామపక్ష అభిమానులు, సామాజిక సంఘాల నాయకులు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతిఒక్కరూ రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు తిమ్మరాజు, నాయకులు రమేష్ శంకర్ ఆంజనేయులు ఎస్ఎఫ్ఐ నాయకులు శివ వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పించిన కుబేరయాదవ్

శెట్టూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించిన కుబేర్‌యాదవ్

భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధాని పేరెన్నికగన్న ఆర్థిక వేత్త మన్మోహన్‌సింగ్ ఇక లేరని తెలిసి తీవ్ర విచారానికి గురయ్యానన్నారు. మేధావి, రాజనీతిజ్ఞుడు, మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతిరూపం, కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు.

విద్యుత్ చార్జీలపై చంద్ర బాదుడు

- వైసిపి ఇన్చార్జి దీపిక ఆధ్వర్యంలోర్యాలీ

హిందూపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త

వైసిపి ర్యాలీ దృశ్యం

వినతిపత్రం ఇస్తున్న దీపికా వేణురెడ్డి

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లో రెండు సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిందని హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ ఆందోళనలకు పిలుపు ఇవ్వడంతో శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుంచి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. బ్యానర్లు, ప్ల కార్డులు చేత పట్టుకొని ర్యాలీ చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం డివిజన్ కార్యాలయంలో ఇంజనీర్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. దీపిక మీడియాతో మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమం జరిగితే ఆనాడు సీఎంగా ఉన్న చంద్రబాబు రైతులు ఉద్యమకారులపై బషీరాబాగ్ లో కాల్పులు జరిపి అనేక మంది మృతికి కారణమయ్యారని ఆరోపించారు. ఇదే చంద్రబాబు రక్త చరిత్ర అని అభివర్ణించారు. 24గంటలు విద్యుత్‌సరఫరా చేస్తామని చెప్పి ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గంలో రోజూ రెండు, మూడు గంటలు విద్యుత్ కోత అమలుచేస్తున్నారని అన్నారు. సర్‌చార్జీల వడ్డింపుకుకూడా సిద్ధమయ్యారన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సదుపాయం ఏమైందని ప్రశ్నించారు. వైయస్ జగన్ పాలనలో 90 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. ఇకనైనా విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీఉల్లా, కురుబ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శివకుమార్, జిల్లా అధ్యక్షురాలు నాగమణి, కన్వీనర్లు మన్సూర్, రాము, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తమ రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీరామరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షాజియాబాద్, మద్దన జయప్ప, ఆసిఫ్, రామచంద్ర, రోషన్, మల్లికార్జున, నాగరాజు, సీఎన్పీ నాగరాజు, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, చిలమత్తూరు ప్రభాకర్ రెడ్డి, శంకరయ్య, శివశంకర్ రెడ్డి, మనోజ్, జెసిఎస్ గిరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ 2,1,116 విరాళం

హిందూపురం టౌన్ డిసెంబరు 27 ప్రభాతవార్త

విరాళం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని గాంధీ కూడలిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త బండారు బాలాజీ శుక్రవారం రూ 2,1,116 రూపాయలను కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు బండారు బాలాజీని శాశ్వత సభ్యత్వంగా నమోదు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దాత బండారు బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు ఆలయ నిర్మాణంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని దాత అన్నారు.

సబ్ జైల్లో బాధితులకు పరామర్శ

అక్రమ కేసులు పెట్టారని వేణు రెడ్డి ఆగ్రహం

హిందూపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న వేణురెడ్డి

చిలమత్తూరు మండలం పెద్దనవల్లిలో వైసిపి కార్యకర్తలపై టిడిపి నాయకుడు దాడి చేసి తప్పుడు కేసులు బనాయించి జైలు పాలు చేశారని వైఎన్ఆర్సిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సబ్ జైల్లో నిందితుల్లో శివప్ప, వెంకటరాముడు, చంద్ర ను వైసిపి ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి పరామర్శించారు. అండగా ఉంటామని మరోసారి ఇచ్చారు. అనంతరం జైలు వెలుపలకి వచ్చిన తర్వాత మీడియాతో వేణు రెడ్డి మాట్లాడుతూ బాధితులైన వైసిపి కార్యకర్తలను పోలీస్ స్టేషన్లోనే టీడీపీ గుండాలు దాడి చేసి కొట్టారని ఆరోపించారు. టైం ఎప్పుడు ఒకేలా ఉండదని మరలా వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని హెచ్చరించారు.

రాష్ట్ర సరిహద్దుల్లో వైయస్ జగన్‌కు స్వాగతం

చిలమత్తూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త

జగన్‌తో మాట్లాడుతున్న దృశ్యం

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి బెంగళూరుకు వెళ్తూ రోడ్డు మార్గంలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దు బాగేపల్లి టోల్గేట్ వద్దకు రాగానే హిందూపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి నేతృతంలో ఘన స్వాగతం పలికారు. సీఎం సీఎం అంటూ వైసిపి కార్యకర్తలు నినాదాలు చేశారు. జగన్‌తో వేణు రెడ్డి కరచాలనం చేస్తూ హిందూపురం నియోజకవర్గంలో పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలను వివరించినట్టు తెలిసింది. జగన్ ప్రతి స్పందిస్తూ అభినందించారు. కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

అంకంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు

బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మాట్లాడుతున్న తహశీల్దారు

మండల పరిధిలో అంకంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు షర్మిల పాల్గొని వినతులను స్వీకరించి, అనంతరం మాట్లాడుతూ.. భూమికి సంబంధించిన అభ్యంతరాలను స్వలాలు,రైతులు అర్జీలుఇస్తే 90 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. అందులో భాగంగా రీసర్వే, వారసత్వపు పేర్లుచేర్పులు,మార్పులు,భూ కొలతలు లాంటివి కూడా పరిష్కరిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాదేవి, విఆర్ఓ ఎరిస్వామి, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

- పెనుకొండ ఆర్డీవో ఆనందరావు

హిందూపురం టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న రైతు

పరిశ్రమల ఏర్పాటుకు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ రావు అన్నారు శుక్రవారం హిందూపురం పారిశ్రామిక వాడలో ఆయన బహిరంగ విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించాలంటే తప్పనిసరిగా స్థానిక ప్రజల అభిప్రాయాల మేరకు ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు హిందూపురం పారిశ్రామిక వాడలోని నియో జిన్ ప్రాపర్టీస్ లిమిటెడ్ 350 ఎకరాల్లో స్థాపించనున్న పరిశ్రమల ఏర్పాటు కోసం పర్యావరణ అనుమతుల నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆంధ్ర కర్ణాటక పర్యావరణ సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశ్రమల స్థాపన కోసం ఆయా గ్రామాల్లో ప్రజల నుండి అభిప్రాయల సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించామన్నారు. గ్రామసభల ద్వారా వచ్చిన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి అందుకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ముని ప్రసాద్ పాల్గొన్నారు.

పెట్రోల్ తో వాహనం తగలబెట్టిన దోషులను వెంటనే శిక్షించాలి

దుండగులు పెట్రోలు పోసి నిప్పు పెట్టి దగ్ధం చేసిన వాహనాన్ని పరిశీలిస్తున్న వైకాపా నాయకులు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం నియోజకవర్గ పట్టణ కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కౌన్సిలర్ అర్చనహరి వాహనాన్ని దుండగులు నిప్పు పెట్టడం దురదృష్టకర సంఘటనని ఇలాంటి కవ్వింపు చర్యలకు భయపడమని కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని ముదిగల్లు రోడ్డులో నివాసముంటున్న కౌన్సిలర్ అర్చన హరిలను కలుసుకొని స్కార్పియో వాహనాన్ని దుండగులు తగులబెట్టిన వైనాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నా యని అన్నారు. అనుమానా లకు తావివ్వకుండా, శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా పోలీసులు దోషులను వెంటనే శిక్షించాలని కోరారు. కౌన్సిలర్ అర్చన కుటుంబానికి మా పార్టీ అంతా తోడుగా ఉంటుందని ఇలాంటి సంఘటనలకు భయపడేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రఘునాథరెడ్డి, న

విద్యుత్‌షాక్‌కు పోటెత్తిన జనం

- కరెంటు చార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి - భారీ ర్యాలీతో నిరసన.. తరలివచ్చిన వైఎస్ఆర్‌సిపి శ్రేణులు - అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి

ర్యాలీగా వస్తున్న వైఎస్ఆర్ సిపి నేతలు

ట్రాన్స్‌కో ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీలు ఇచ్చి ఇప్పుడు అడ్డగోలుగా ప్రజల మీద భారం మోపిన కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి కరెంటు ఆఫీస్ వరకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వివిధ సఘాల నేతలతోకలసి ఆలూరు సాంబశివారెడ్డి కరెంటు చార్జీల పెంపును నిరసనిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. అపద్దపు హామీలతో అధికారం చేపట్టి విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలను మోసం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన విద్యుత్ చార్జీల బాదుడు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ విధంగా చార్జీల పెంపును రద్దు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్‌సిపి పోరాటం ఆగదన్నారు. ఆనాడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు జగన్‌పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. మోసపూరిత హామీలతో అధికారం చేపట్టి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా చుక్కలు చూపుతున్నారని విమర్శించారు. నాటి జగనన్న పరిపాలనలో ఏదో రూపంలో ప్రజలకు సంక్షేమం అందిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎలాంటి పథకాలు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం సమన్వయ కర్త వీరాంజినేయులు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు అధికారం కోసం అపద్దపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని, కరెంటు చార్జీలను వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ట్రాన్స్‌కో ఏఈ విజయ్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంవి.నారాయణ, నరేంద్రరెడ్డి, బండి లలితా కళ్యాణి, కాటమయ్య, అలీ, ప్రసాద్, వెంకటరాముడు, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి యోగేశ్వ రి, మిద్దెకుళ్లాయప్ప, జడ్పిటిసి నీలం భాస్కర్, శ్రీనివాసు లునాయక్, బుక్కరాయ సముద్రం సర్పంచు పార్వతి, తరిమెల భాస్కర్‌రెడ్డి, రంగ స్వామి, మదిరేపల్లి రవీంద్రరె డ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం ని విమర్శిస్తే సహించం

జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి విద్యుత్ చార్జీల పెంపు పాపం ముమ్మాటికి వైసిపిదే

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవా జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే సహించేది లేదని అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టిసి వరుణ్ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను హెచ్చరించారు. డిప్యూటీ సీఎం పై మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని ,మాధవకు నైతికత లేదని డిప్యూటీ సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని ఘాటుగా స్పందించారు . శుక్రవారం వైసిపి ఆందోళన కార్యక్రమం లో భాగంగా గోరంట్ల మాధవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యుత్ చార్జీల పెంపు పాపం ముమ్మాటికి వైసీపీ దే అన్నారు. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచే విధంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపిని ఏనాడో ప్రజలు మరిచిపోయారని, ఇక గోరంట్ల మాధవ్ ను పట్టించుకునే పరిస్థితుల్లో వైసిపి కూడా లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే చిత్తశుద్ధి కలిగిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే జన సైనికుల ప్రతిఘటన తప్పదని టీసీ వరుణ్ హెచ్చరించారు.

రైతు జీవన చిత్రం "మట్టి మట్టి"-ఆచార్య రాచపాళెం

అనంతపురం, డిసెంబర్ 26, (ప్రభాతవార్త బ్యూరో)

ప్రఖ్యాత కవి దర్భశయనం శ్రీనివాసాచార్య రచించిన "మట్టి మట్టి" వ్యవసాయ కవితల సంపుటి పుస్తక పరిచయ సభ "స్పందన" అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లోని కామర్స్ సెమినార్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యం వ్యవసాయ జీవితాన్ని, రైతు కరువును, కన్నీళ్లను సమర్థవంతంగా చిత్రించిందని తెలియజేశారు. కవి దర్భశయనం రైతుతో కలిసి దుఃఖించారని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన మరొక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో రైతులు ఆత్మహత్య చేసుకున్నది ఒక్క అనంతపురం జిల్లాలోనేనని రాయలసీమ ఉద్యమ నేపథ్యాన్ని, అవసరాన్ని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ఇంచార్జ్ శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ ఇటువంటి రైతు కవిత్వం విద్యార్థుల మధ్య ఆవిష్కరించడం ముదావహం అన్నారు. ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్ "మట్టి మట్టి" పుస్తకాన్ని సమీక్ష చేశారు. కవిత్వంలో పత్ర హరితాన్ని కలిగిన కవి దర్భశయనం అని, గత రెండు దశాబ్దాలలో జరిగిన వ్యవసాయ విధ్వంసాన్ని బలంగా కవిత్వం ద్వారా వ్యక్తీకరించారని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవి, తెలుగు అధ్యాపకుడు డా.అంకే శ్రీనివాస్ మాట్లాడుతూ రాయలసీమ లో రైతు ఆత్మ హత్యలు ఎక్కువగా జరిగినందుకు వ్యవసాయ సాహిత్యం ఇక్కడి నుండే ఎక్కువగా వచ్చిందని తెలిపారు. తమ కుటుంబ అనుభవం, తన చుట్టూ ఉన్న రైతు జీవితాల వల్ల ప్రభావితమై "మట్టి మట్టి" కవితా సంపుటిని రాయ డం జరిగిందని కవి దర్భశయనం శ్రీనివాసాచార్య అన్నారు. అనం తరం వ్యవసాయ నేపథ్యం లో కవితల పోటీలో విజేతలైన విద్యా ర్థులకు "స్పందన" అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి. చంద్రశేఖర శాస్త్రి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు యోగేశ్వర నాయుడు, అంకె మదన్ మోహన్, సాహితీవేత్తలు శాంతి నారాయణ, ఉప్పరపాటి వెంక టేశులు, తరిమెల అమరనాథరెడ్డి, రియాజ్, చెట్ల ఈరన్న పాల్గొన్నారు.

పుస్తక పరిచయ సభలో అనంత కవులు

సంపదను సృష్టిస్తామంటూ ప్రజలపై విధ్యుత్ భారాన్ని మోపిన చంద్రబాబు

ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలి జీవించే హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం పెంచిన విధ్యుత్ చార్జీలను వెంటనే తగించాలని వైసీపీ నేతల డిమాండ్

పామిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంపదను సృష్టించి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎన్నికల్లో అనేక హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టాక ఇచ్చిన హామీలను విస్మరించిన చంద్రబాబునాయుడు విధ్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై మోమలేని భారాన్ని మోపారని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభారాణి భర్త కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పార్టీ రూరల్ పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గుంతకల్లులో జరుగుతున్న విధ్యుత్ చార్జీల బాదుడుపై వైసీపీ పోరుబాట కార్యక్రమానికి ఆపార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్ళారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విపలమైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విధ్యుత్ చార్జీలను పెంచుతూ ప్రజలపై మరితం భారాన్ని మోపిందని విమర్శించారు. ప్రతిపక్ష లో ఉన్నప్పుడు విధ్యుత్ చార్జీల పెంపెను వ్యతిరేకించిన చంద్రబాబునా యుడు ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టాక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కార్పోరేట్ దిగ్గజం ఆధాని కనుసన్నల్లో మెదులుతూ వినియోగదారులపై విధ్యుత్ చార్జీ భారాన్ని మోపటం ఎంతవరకూ సమం జసమని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న పాలకులు జీవించే హక్కులను కాల రాసున్నారని ఆరోపించారు. గృహ వినియోగ దారులపై మోపిన రూ.15,485.30 కోట్ల చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకుంటూ ఎన్ని కల్లో ఇచ్చిన హామీ మేరకు విధ్యుత్ చార్జీల పెంపును నిలిపివేస్తూ ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విధ్యుత్‌ను కొనసాగించి వ్యవ సాయ పంపుసెట్లకు తక్షణం విధ్యుత్ కనెక్షన్‌లను మం జూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వైసీపీ పోరుబాట కార్యక్రమంలో వైసీపీ నేతలు.

అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యానికి క్షమాపణ చెప్పిన జెసి ప్రభాకర్ రెడ్డి

మొదటిపేజి తరువాయి... ఉంచుకొని, మా కుటుంబ సభ్య ల వినతిని పరిగణలోకి తీసుకొని ఒక అడుగు వెనక్కి వేస్తున్నారని, ప్లయాస్ తోలుకొని కాంట్రాక్ట్‌ను ఎవరికైనా ఇచ్చుకోవచ్చని జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడిం చారు .వైసీపీ నుంచి ఒత్తడి వచ్చినా ఆ పార్టీ లోకి వెళ్ళలేదు... రాష్ట్ర లో గత వైసిపిహాయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మా ఇంటికి వచ్చిన సమయంలో .ఒకటి సరెండర్ కావాలి లేదా ఊరు విడిచి వెళ్లుతా రు అని అందరూ అనుకున్నారు.

అలాంటి సమయంలో నియోజక వర్గంలో ప్రజలు నా వెంటనడిచారు.వారికి రుణ పడి ఉన్నాను అని, గత ప్రభుత్వ హాయం లో వైసీపీ నుంచి ఒత్తిడీ వచ్చిన ఆ పార్టీలోకి వెళ్లలేదు అని తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. వైసిపి లొంగకపోవడం వల్లనే ఈడీ ద్వారా మా బస్సులు సీజ్ చేయించారని ఆయన చెప్పారు. వైసిపి హాయంలో పొగరు ,ఫ్రిస్టేజ్‌తో నేను లేకుంటే ఏ సమస్య ఉండేది కాదు అన్నారు.. ఏమి జరిగినా మా నాయకుడు చంద్రబాబు నాయుడును నమ్ముకుని ఆయన వెంట నడిచాను అని జేసీ ప్రభాకర్‌రెడ్డి వివరించారు. నాకు వైఎస్ కుటుంబానికి ఎన్నో ఏళ్ల గా ఉన్న బంధం పోయింది పెద్దాయన (వైయస్ రాజారెడ్డి) వల్ల నే.మా కుటుంబం ముందు నుంచి ఉన్నతంగా బతికింది.లాంగ్ రూట్‌లో బస్సులు తిప్పిన వాడిని... ఇవాళ బస్సులు పోగొట్టుకు న్నాం అని జె. సి.ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. ఐదేళ్ల లో నా ప్రతిష్ట, పొగురు కోసం పోగొట్టున్నాం. ప్లయాస్ ను నేను డబ్బులు కోసం లారీల ద్వారా తీసుకురాలేదు.నేను ఈ రోజుకి బాగున్నాను.. ప్రెస్టీజ్ కోసం యాస్ తొలుతు వచ్చాను.నా లారీలు నిలిపారు. అద్దాలు పగలగొట్టారు... ఇప్పటికీ అక్కడెఉన్నాయి.మా ఊర్లో ఆపితే దౌర్జన్యం అంటారు.నా మీద, మా కార్యకర్తలు పై ఉన్నన్ని ఎఫ్ ఐ ఆర్ లు ఎవరి పై లేవు.మేము లేని వాళ్ళం కాదు.... ప్రెస్టీజ్ కోసం తాడిపత్రి ప్రాంతం లో పోరాటం చేస్తున్నాం. సుమారు 40 వేల మంది ఆధారపడిన అల్ట్రాటెక్ ను ఇబ్బంది పెట్టదల్చుకోలేదు.అందుకే అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థకు క్షమాపణ చెబుతున్నా అని, ప్లేయర్స్ కాంటాక్ట్ ను ఎవరికైనా ఇచ్చుకోవచ్చని ఆయన వివరించారు..

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి - ఎంపీపీ

బుక్కరాయసముద్రం డిశంబర్ 27 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో భూమి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబందిత రెవెన్యూ శాఖను ఆదేశించిన ఎంపీపీ దాసరి సునీత.ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ సునీత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భగ వారు మాట్లడుతూ భూమి సమస్యలతోపాటు గ్రామాల్లో పారుశుద్ధ్యం లో భాగంగా తాగునీరు, విద్యుత్,డ్రైనేజుల పై శ్రద్ద వహించాలన్నారు.అనంతరం వివిద శాఖల పని తీరు పై చర్చించారు.మండలంలో జరుగు చున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్లు,డ్రైనేజుల పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు .గ్రామాల్లో ఏమైన సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకరావాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల తహశీల్దార్ పుణ్యవతి,ఎంపిడిఓ సల్మాన్, ఇఒఆర్‌డి సదాశివా, హౌసింగ్ డిఇ రామ్మూర్తి,వెలుగు ఎపిఎం నారాయ ణస్వామి, తోపాటు వివిద శాఖల అదికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న ఎంపీపీ సునీత

అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ సాక్షిగా మరుగుదొడ్ల సమస్యపై.. ఐ డోంట్ కేర్.. ఐ డోంట్ బేర్.. అని నోరు పారేసుకున్న వార్డెన్

మొదటిపేజి తరువాయి... తీర్చుకోవాలంటే వసతి గృహం వెనుకువైపు ఉన్న సోమావతి నది పరివాహక ప్రాంతంలోని ముళ్ల చెట్ల పొదల్లోకి వెళ్లి తమ అవసరాలను తీర్చుకుంటున్నట్లు తెలిసింది. ఈ విషయంపై తనిఖీకి వచ్చిన వెల్ఫేర్ అధికారి దృష్టికి పాత్రికేయులు తీసుకెళ్లారు. విధులు నిర్వహిస్తున్న వార్డెన్‌ను అధికారి ప్రశ్నించగా సదరు వార్డెన్ నింపాదిగా ఐ డోంట్ కేర్.. ఐ డోంట్ బేర్ అన్న నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. ఒక పక్క ప్రభుత్వం సంక్షేమం కోసం అన్ని సౌకర్యాల కల్పన కోసం నిధులను కేటాయించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి అహర్నిశలు కృషి చేస్తోంది. అయితే కొంత మంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా కనీసం విద్యార్థుల బాగోగులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా స్థానికంగా ఉండకుండా అధికారులను సైతం తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి సామధాన, బేద, దండోపాయాలను ఉపయోగించి తమ హవాను కొనసాగిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. స్థానిక ఎస్సీ హాస్టల్‌లో ఒకపక్క మరుగుదొడ్లు పని చేయకపోవడం, మరోపక్క సిబ్బంది కొరత ఉండటం, సమస్యలు తిష్టవేసి ఉన్నప్పటికీ అవేవీ పట్టించుకోకుండా తనకు నచ్చిన సమయంలో విధులకు హాజరై, అతిథి పాత్ర పోషిస్తున్నట్లు ఆరోప ణలు గుప్పు మంటున్నాయి. ఒడి చెరువు మ ండల కేంద్రానికి 20 కిలోమీ ఽటర్ల దూరంలో ఉన్న కదిరి నుంచి అధికారి విధులకు వచ్చేంత వరకు విద్యార్థులకు ఉదయం అందించాల్సిన అల్పాహారం వండడానికి ఆలస్యం కావడంతోపాటు సిబ్బంది సైతం వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించినట్లు విమర్శలు ఉన్నాయి. కేవలం బియ్యం బస్తాను మాత్రమే బయట ఉంచి మిగిలిన సరుకులు స్టోర్ రూమ్‌లో పెట్టి తాళం వేసుకుని వెళ్లిపోవడం అధికారికి పరిపాటిగా మారిందన్న ఆరోపణలు లేకపోలేదు. నిత్యం కదిరి నుంచి ఉదయం ఆరింటికే విధులు హాజరు కావాల్సిన అధికారి సుమారు గంటపైగా ఆలస్యంగా రావడంతో వచ్చిన తర్వాత కూరగాయలు, సరుకులు, ఇచ్చిన పిమ్మటే అల్పాహారానికి సంబంధించిన వంటలు వండి విద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఆలస్యంగా పాఠశాలకు వెళ్లడం, నిత్యాకృత్యంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఎస్సీ హాస్టల్ నుంచి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే సుమారుగా ఒక కిలోమీటర్ దూరంలో ఉండటం కొసమెరుపుగా నిలుస్తోంది. విద్యార్థులు ప్రతి రోజు కిలోమీటర్ దూరం నుంచి రోడ్డంతా ట్రాఫిక్‌గా ఉన్న రహదారి గుండ నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పాఠశాలకు వెళ్లి విద్యాభ్యాసాన్ని కొనసగి స్తున్నారు. అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వీటన్నింటినీ దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అధికారి వచ్చామా వెళ్లామా.. అంటూ విధులకు హాజరై వెళ్లడం విడ్డూరంగా ఉందని సదరు బాహాటంగా విమర్శిస్తున్నారు. అంతేకాక హాస్టల్ పర్యవేక్షణలోనూ, విద్యార్థుల వసతి కల్పనలోనూ అధికారులు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతనిధులు అధికారిని ప్రశ్నించినా ఆ అధికారి తాను ఉద్యోగ సంఘాల యూనియన్ నాయకునిగా ఉన్నానని, తాను ఇక్కడ పది సంవత్సరాల కాలం పాటు ఉండటానికి జీవోలు ఉన్నా యం టూ సమా ధానాలు చెప్పడం ఆ వార్డెన్‌కు రివాజుగా మారింది. ప్రభు త్వం ఉద్యో గుల బదిలీల విషయంలో ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు యూనియన్ నాయకులకు సడలింపు ఇచ్చిందని బాహాటంగా చెప్పుకుని తన పబ్బం గడు పుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా అధికారి సాక్షిగా మరుగుదొడ్ల సమస్య విషయమై ప్రశ్నించగా సదరు వార్డెన్ ఐ డోంట్ కేర్.. ఐ డోంట్ బేర్ అంటూ.. నిర్లక్ష్య సమాధానం సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చర్చనీయా ంశమైంది.

అలాంటి వాఖ్యలు వాడింది వాస్తవమే.. : ఏఎస్‌డబ్ల్యూఓ

ఓడిచెరువు మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహంలో మరుగుదొడ్లు పనిచేయని విషయం వాస్తవమేనని అయితే సంవత్సర కాలం నుంచి పని చేయడం లేదన్న విషయం తనకు గాని, ఉన్నతాధికారులకు కానీ వార్డెన్ తెలపకపోవడం నిర్లక్ష్యమే నన్నారు. తన సమక్షంలోనే మరుగుదొడ్ల మరమ్మత్తులు ఎందుకు చేయలేదని పాత్రికేయులు అడిగిన దానికి ఐ డోంట్ కేర్.. అడోంట్ బేర్ అంటూ నోరు జారారని అలా మాట్లాడకూడదన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొచ్చి వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని, ఇలా మాట్లాడటం సబబు కాదని, తాను కూడా మందలించినట్లు ఏఎస్‌డబ్ల్యూఓ రెడ్డి బాలాజీ ప్రభాతవార్తకు తెలిపారు.

ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఈ నెలకు సంబంధించి జనవరి 2025 1వ తేదిన జరుగు పింఛన్ పంపిణీ ఒక రోజు ముందు అనగా డిసెంబర్ 31న ఉదయం 6:00 గంటలకు గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్‌దారుని ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయబడుతుందని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ ఒక ప్రక్టన ద్వారా తెలియజేశారు. పింఛన్‌దారులు గమనించి ఈ నెల 31నే పొందవచ్చని, ఎవరు కూడా సచివాలయాల వద్దకుగాని, ఇతర కార్యాలయాల వద్దకు కాని వెళ్లవలసని అవసరం లేదన్నారు. పింఛన్ పంపిణీ రెండు రోజులు అనగా 31-12-2024, 2-1-2025తేది జరుగుతుందన్నారు. మొదటి రోజే పింఛన్‌దారులందరికీ పింఛన్ పంపిణీ చేస్తారన్నారు.

ఎస్సీ జనాభా వివరాలపై సోషల్ ఆడిట్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ జనాభా వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్సీ కులగణన వివరాలను ఈ నెల 26వ తేది నుంచి గ్రామ/వార్డు సచివాయాల్లో ప్రదర్శిస్తామన్నారు. దీనిపై జిల్లాలోని ఎస్సీ పౌరులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31వ తేదిలోపు సచివాలయాల్లో అందించాలని పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి - తహశీల్దారు బ్రహ్మయ్య

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

రెవెన్యూ సదస్సుకు హాజరైన ప్రజలు

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నవరం, వెస్ట్ నర్సాపురం రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందని భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి చక్కటి వేదికని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు పునీత్‌కుమార్, ఫారెస్ట్ అధికారి రామ్మోహన్, విఆర్ఓలు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కోటంకలో రెవిన్యూ సదస్సు

గార్లదిన్నె డిసెంబర్ 27ప్రభాతవార్త: గార్లదిన్నె మండల పరిధిలోని కనుంపల్లి గ్రామము నందు తహసీల్దార్ ఈరమ్మ ఆధ్వ ర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ ఈర మ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల యందలి భూ సమ స్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యక్ర మం నిర్వహించడం జరిగిందనీ కావున రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దామోదరమ్మ,ఆర్ ఐ, వి ఆర్ ఓలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న తహసీల్దార్ ఈరమ్మ

అంతరాష్ట్ర పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కూడేరు కెజిబివి విద్యార్థులు

కూడేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

68వ స్కూల్‌గేమ్స్‌లో భాగంగా అండర్ 14, 17, 18 అంతరాష్ట్ర కురాష్ పోటీలు రైల్వే కోడూరు జూనియర్ కళాశాలలో ఈ నెలలో 26, 27 జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని కెజిబివి పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినిలు ఎనిమిది మొదటి స్థానాల్లో గెలుపొంది బంగారు పతకాల్ని కైవసం చేసుకున్నారు. ఈ విద్యార్థులంతా చత్తీస్‌ఘడ్‌లోని రామ్మూర్‌లో 2 నుంచి 6వరకు జనవరి 2025లో జరగబో యే జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికయ్యారని కెజిబివి పాఠశాల ఎస్ఓ ఉమాదేవి, పిఈటి అంజనీ బాయి తెలుపుతూ విద్యార్థులైన నిషా, వర్షిణి, అక్షిత్, నవ్యశ్రీ, పూజిత, చందన, లోకేశ్వరి, రహల్యలను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి

పామిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

2025 జనవరి నెలకు సంబందించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒకరోజు ముందుగా ఈనెల 31వ తేదిన లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపిడిఓ తేజోష్ణ ప

విద్యుత్ చార్జీలు పెంచిన ఘనుడు జగన్‌రెడ్డి

- చార్జీలు పెంచి వైసీపీ పార్టీ ధర్నాలు చేయడం సిగ్గు చేటు - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విద్యుత్‌చార్జీలు పెంచిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని చార్జీలను తానే పెంచి తానే ధర్నాలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విమర్శించారు. శుక్రవారం ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యుత్‌చార్జీల పెంపుపై వైసీపీ నాయకులు జగన్ ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే నెలరోజుల్లోనే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు షాక్ ఇచ్చారని, ఒక్కసారిగా 15 శాతం విద్యుత్ చార్జీలు పెంచిన ఘనుడు జగన్ అన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్‌మోహన్‌రెడ్డికి అప్పగించడం జరిగిందని, సిపిఏలను రద్దు చేయడంతో సోలార్, విండ్ పెట్టుబడి దారులను బెదిరించి రాష్ట్రం నుంచి వారిని వెళ్లగొట్టారని, దీంతో రాష్ట్రంలో 15వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ కోల్పోవడం జరిగిందన్నారు. జెన్‌కో విద్యుత్ ప్లాంట్ ద్వారా యూనిట్ 5 రూపాయలకు వస్తోంది, అయితే దీనిని కాదని కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్ లోయూనిట్ 8 నుంచి 14 రూపాయలకు కొనుగోలు చేసి విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రజలపై వేసిన ఘనుడు జగన్ అని ఆమె ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు షాపాలుగా మారి ఇందన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారం పడుతోందన్నారు. గత ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసినందుకు ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్‌కు అయినా జగన్‌రెడ్డి కోలుకుంటారని అనుకున్నాం కానీ ఇంకా అదే పంతాన కొనసాగుతుండటం చూస్తే విడ్డూరమని ఆమె పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

జగన్ చేసిన పాపాల వలనే నేటి విద్యుత్ చార్జీల భారం

- జగన్ హయాంలోనే విద్యుత్ చార్జీల పెంచాలని నిర్ణయం - అన్నీ తెలిసినా ఇప్పుడు నిరసనల పేరుతో నాటకాలు ఆడుతున్నారు - వైసీపీ చేపట్టిన పోరుబాటపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

జగన్ చేతకానితనం, స్వార్థప్రయోజనాలతో తీసుకున్న నిర్ణయాల కారణంగానే నేటి విద్యుత్ చార్జీల పెంపు అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ శుక్రవారం చేపట్టిన విద్యుత్ చార్జీలపై పోరుబాట కార్యక్రమం మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014-19 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టార న్నారు. ప్రజలపై ఎలాంటి భారం వేయకుండా చూశారన్నారు. కానీ ఆ తర్వాత జగన్ విద్యుత్ రంగాన్నే దెబ్బతీశారన్నారు. ఆ రోజు ఉన్న పిపిఏ లను రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారన్నారు. ఆ రోజు నుంచే రాష్ట్రం లో విద్యుత్ కష్టాలు మొదలయ్యాయన్నారు. మరోవైపు విరివిగా లభిస్తున్న సోలార్, విండ్ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆ కంపెనీలను వెళ్లగొట్టారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏకంగా పదిసార్లు విద్యు త్‌చార్జీలు పెంచిన విషయాన్ని దాచిపెట్ట లేర న్నారు. ట్రూ అప్ చార్జీల భారం జగన్‌దేనని దగ్గుపాటి అన్నారు. నీ హయాంలోనే విద్యుత్ చార్జీల పెంపుపై ప్రతిపాదనలు వచ్చాయని, చేసేదంతా చేసి ఇప్పుడు నిరసనల పేరుతో నా టకాలు ఆడుతున్నారన్నారు. నీ కపట నాటకాల్ని, మీ మాటల్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ముఖ్య మంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెడతారన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

గోల్డ్ లోన్ ఫైనాన్స్ కంపెనీలో వెలుగుచూసిన కుంభకోణం..!

-వినియోగదారులు తాకట్టుపెట్టిన బంగారు నగలను మాయం చేసిన మేనేజర్ -బంగారం విడిపించుకోవడానికి వినియోగదారులు రాగా బయటపడ్డ బండారం -మేనేజర్‌పై చర్యలు కోరుతూ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన కంపెనీ ఆడిటర్లు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ఒక ప్రముఖ గోల్డ్ లోన్ ఫైనాన్స్ కంపెనీలో బంగారం కుంభకోణం వెలుగు చూసింది. వినియోగదారులు తాకట్టు పెట్టిన బంగారాన్ని సదరు ఫైనాన్స్ కంపెనీకు చెందిన బ్రాంచి మేనేజర్ మాయం చేసినట్లు తెలిసింది. సదరు గోల్డ్ లోన్ ఫైనాన్స్ కంపెనీలో బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు పొందిన కొందరు వినియోగదారులు డబ్బులు కట్టి బంగారాన్ని విడిపించుకోవడానికి వెళ్లిన క్రమంలో బంగారు నగలు కనబడకుండా పోవడంతో ఈ కుంభకోణం వెలుగు చూసినట్లు సమాచారం. ఈ విషయాన్ని సదరు గోల్డ్ లోన్ ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది ప్రధాన కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో అక్కడి నుండి ఆడిటర్లు ఉరవకొండ బ్రాంచికు చేరుకొని గోల్డ్ లోన్స్, వాటికి సంబంధించిన బంగారం వివరాలపై ఆరా తీయగా అవాక్కయ్యే వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. లక్షలాది రూపాయలు విలువ చేసే బంగారాన్ని సదరు బ్రాంచి మేనేజర్ తన సొంత అవసరాలకు మాయంచేసి దాన్ని మరొకచోట తాకట్టుపెట్టి డబ్బు తీసుకొని వాడుకున్నట్లు గుర్తించినట్లు తెలిసింది. బ్రాంచిలో జరిగిన కుంభకో ణంపై ప్రధాన కార్యాలయంకు చెందిన ఆడిటర్లు పలువురు ఉరవకొండ యు పీఎస్‌లో పిర్యాదు చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కుంభ కోణం విషయం బయటకు పొక్కడంతో సదరు బ్రాంచిలో బంగారాన్ని తాక ట్టుపెట్టిన వినియోగదారులందరూ తమ పరిస్థితి ఏమిటని గగ్గోలు పెడు తున్నట్లు సమాచారం. ఈ విషయంపై యుపిఎస్ సిఐ మహానందిని ప్రభాత వార్త వివరణ కోరగా ఈ విషయంపై ఫిర్యాదు చేయడానికి కంపెనీకి సంబ ంధించిన కొందరు వచ్చారని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బంగారు నగలు

విద్యుత్తు చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే

తాను పెంచిన చార్జీలపై తానే నిరసన కార్యక్రమానికి ఇప్పుడు పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

అనంతపురం, డిసెంబర్ 27, ప్రభాత వార్త బ్యూరో

రాష్ట్రంలో సీఎంగా వై.యస్ జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి. జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ రెడ్డి ఈఆర్సీని ఆదేశించారని, నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వం పై దొంగ ఆరోపణలు చేస్తున్నారు అని, ప్రజలు జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి అని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలు రాయిని దాటి, జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని చరిత్రలో తుగ్లక్ సిఎంగా నిలిచారని ఆయన విమర్శించారు. అనంతపురము జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలిసి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శుక్రవారం ఆనంత పురములోని జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారు. 2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోయేనా టికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని ఆయన విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ విద్యుత్ లోటును సృష్టించారు. ముఖ్యంగా పిపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను మన రాష్ట్రం కోల్పోయేలా చేశారని కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చలవిడిగా విజయ సాయి రెడ్డి కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేసిన ఘనత జగన్ కే దక్కుతుంది ఆయన విమర్శిం చారు. కరెంట్ యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్‌ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిం దని వెంకటశివుడు యాదవ్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉండగా ఎన్నికల ముందు ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని వాయిదాల పర్వంతో కమిషన్ రద్దు అయ్యే వారం ముందు ట్రూ అప్ చార్జీల పెంపును ఆమోదం ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి గద్దె దిగినా గానీ ఆయన చేసిన పాపాల కారణంగా ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ప్రచార కార్యదర్శి కూచి హరి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గంజే నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

6 నెలల చంద్రబాబు పాలనలో ప్రజలపై రూ.15వేల కోట్ల విద్యుత్ భారం..!

- విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రజలను నమ్మించి చంద్రబాబు వంచించారు - సంపద సృష్టించి ప్రజలను జీవన ప్రమాణాలు పెంచడం అంటే ఇదేనేమో - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి - విద్యుత్‌శాఖ డీఈఈ కార్యాలయం ముందు వైఎస్సార్‌సీపీ పోరుబాట ధర్నా

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎన్నికల ముందు తమ ప్రభుత్వంలో ఐదేళ్ళు విద్యుత్ చార్జీలు పెంచమని భారం తగ్గిస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కేవలం 6 నెలల కాలంలోనే విద్యుత్ వినియోగదారులపై 15,485 కోట్ల రూపాయల భారం మోపిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శి ంచారు. వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో 'కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట' పేరుతో విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అంతకు ముందు ఉరగాద్రి కళ్యాణ మండపం ప్రాంతం నుండి వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఇప్పుడు విజన్- 2047 అని అంటున్నారని ఆయన చెప్పే విజన్ అంతా ప్రజల్లో కొనగోలు శక్తి పెంచే విజన్ కాదని ప్రజలపై భారాలను పెంచే విజన్ అని విమర్శించారు. రేపేమి చేస్తావో, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తావో లేదో చెప్పమని ప్రజలు అడుగుతుంటే 2047లోగా రాష్ట్రంలో తలసరి ఆదాయాన్ని 13 నుంచి 15 రెట్లు పెంచుతామని పగటి వేషగాళ్ళ మాదిరి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. రిజిస్ట్రేషన్ పన్నులు పెద్దఎత్తున పెంచుతున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని చంద్రబాబు సీఎం అయిన నాటి నుండి ప్రజల చేతుల్లో చిల్లిగవ్వ కూడా లేదన్నారు. జగన్ పాలనలో రైతు భరోసా, అమ్మఒడి, ఆసరా తదితర సీ ఢములతో మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు ఉండేవని వారిలో కొనగో లు శక్తి పెరిగిందన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు సంపద సృష్టిస్తానని చెప్పి విద్యుత్ భారం మోపారని విమర్శి ంచారు. చంద్రబాబు కేవలం 6 నెలల్లో 70 కోట్లకుపైగా అప్పులు చేశారని, అమరావతికి మరో 50వేల కోట్లు అప్పులు చేస్తానంటున్నారని వాపోయారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లోనే కాకుండా ఇప్పుడు పల్లెల రోడ్లకు కూడా టోల్ ఫీజును వసూళు చేయబోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నేతృ త్వంలోని కూటమి పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలందరూ జగ న్‌వైపు చూస్తున్నా రన్నారు. ఉరవకొండ ప్రాంత పోలీసులపై విరుచుకుపడిన వై.విశ్వేశ్వరరెడ్డి కొందరు పోలీసు అధికారులు టీడీపీ కండువాలు కప్పుకొని పనిచేస్తున్నారని, ఒక అధికారి వైఎస్సార్‌సీపీ వారిని టీడీపీలో చేర్పించే పని లో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకపక్షంగా, కక్షపూరితంగా వ్యవ హరించే పోలీసులను ఎవరినీ వదిలిపెట్టమని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక వారు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ధర్నా అనంతరం విద్యుత్‌శాఖ డీఈఈ భాస్కర్, ఏఈ గురుమూర్తిలకు విని యోగదారులపై మోపిన 15,485.36 కోట్ల విద్యుత్ చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలపివేయాలని, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగిం చాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, కూడేరు ఎంపీపీలు ఎం.నరసింహులు, రమావత్ దేవిబాయి, ఎం.నారాయణరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, పార్టీ ఇంచార్జులు మూలగిరిపల్లి ఓబన్న, ఏ.సి.ఎర్రిస్వామి, బి.సోమశేఖరరెడ్డి, బైరెడ్డి రామచంద్రారెడ్డి, నాయకులు సి.పి.వీరన్న, ఎం.బసవరాజు, కె.భీమరెడ్డి, సర్పంచులు మోనలిసా, బి.యోగేంద్రరెడ్డి, ఎం.జగదీష్, వీరాంజినేయులు, సిద్దప్ప, శివాజీనాయక్, శ్రీరాములు, నాయకులు జోగి వెంకటేష్, హావళిగి భరత్‌రెడ్డి, బి.ఆసీఫ్, నాగప్ప, నారాయణప్ప, పచ్చి రవి, అనీల్, ఈడిగ ప్రసాద్, ఈశ్వర్, రామాంజి నేయులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

విద్యుత్‌శాఖ డీఈఈ, ఏఈఈలకు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బంధీ చర్యలు

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. గత మూడు నెలల్లో రెండు పెద్ద ప్రమాదాలు జిల్లాలో జరిగాయని జిల్లాలో ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడం చాలా సీరియర్ నెస్ విషయమని వాటి నివారణకు కృషి చేయాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించాలన్నారు. ఈ విషయమై మానవతా దృక్పథంతో ఆలోచించాలన్నారు. ఏపిఎస్‌ఆర్టీసి పరిధిలో బస్సు డ్రైవర్లకు నిత్యం హెల్త్ చెకప్ చేయించాలని వారికి శిక్షణ కూడా ఇవ్వాలని, దూర ప్రాంతాల బస్సులకు వెళ్లే డ్రైవర్లకు విరామ సమయాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరగగా ఆయా బ్లాక్ స్పాట్లలో సంబంధిత అన్ని శాఖలు కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయడం జరిగిందని డిటిసి తెలుపుగా బ్లాక్ స్పాట్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, ప్రమాదాలు జరిగే స్థలం అని సూచిక బోర్డులను లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గుడ్ సమారిటన్‌కు సంబంధించి అవగహన కార్యక్రమాలు నిర్వహిం చాల న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను అధికంగా వాయిస్ సౌండ్ వచ్చే బైక్ సైలెన్సర్‌పై కేసులు నమోదు చేయాలని, హెల్మెట్ ఉపయోగించని వారిపై సెల్‌ఫోన్ పెట్టుకుని డ్రైవింగ్ చేసే వారిపై ఫైన్ వసూలు చేయాలన్నారు. ఆర్ అండ్‌బి పరిధిలో వున్న రహదారులకు జనవరిలోపు రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ఐఎస్ఐ మార్క్ వున్న హెల్మెట్లు పెట్టుకున్న వారికి ప్రతినెలా బహుమతులు ఇవ్వాలని, అలాంటి వారిని గుర్తిం చాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్ర మాలు చేపట్టాల న్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిపిఒ నాగరాజునాయుడు, పిఆర్‌ఎస్ఇ జహీర్‌అస్లాం, ఏపిఎస్‌ఆర్టీసి ఆర్‌ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికు మార్, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, నేషనల్ హైవే మేనేజర్ టెక్నికల్ మురళీకృష్ణ, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమీషనర్ రామ లింగేశ్వర్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరిం టెండెంట్ వసంతలత, ఆం ్రఅండ్‌బి ఈఈ జెపి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రఘుప్ర సాద్, ఆర్డీటి కో ఆర్డినేటర్ తిప్పేస్వామి, వివిధ శాఖల అధికారులు, ఎన్‌జిఒలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

సువర్ణముఖి నదిలో సంవృద్ధిగా ఉన్న ఇసుక ఎంచక్క కర్ణాటకకు..!

- కర్ణాటక రాష్ట్రంలో దోసెడు ఇసుక తీసుకెళ్లే వీలులేదు - అక్కడి నిబంధనలు చాలా కఠిన తరంగా ఉన్నాయి

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అగళి మండలంలో సుమారు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో సువర్ణముఖి నది ఉంది. ఈ ఏరుకు ఎగువ ప్రాంతంలోని కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూక, తుమకూరు జిల్లా సిద్దర కొండ ప్రాంతంలో వర్షం వస్తే ఎగువప్రాంతం నుంచి సువర్ణముఖి నదిలోకి ఇసుక చేరుతుంది. ఆ విధంగా ఎగువ ప్రాంతంలో వర్షం కురవడంతో సువర్ణముఖిలో సంవృద్ధిగా ఇసుక చేరింది. ప్రభుత్వం పేదలు ఇళ్లు నిర్మించుకోవడం, మరుగుదొడ్లు నిర్మించుకోవడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు, కమ్యునిటీ భవనాల నిర్మాణాలకు, సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఇసుకను అందిస్తోంది. పేదలకు ఉచితంగా ఇసుకను ఇస్తున్నట్లు నిర్ణయించింది. ఉచితం ఇస్తున్నారు కానీ దానికి ఒక పద్ధతి, ఒక ఇండెంట్‌కానీ, ఒక అనుమతి కానీ లేక పోవడంతో అగళి మండలంలో ఇళ్ల నిర్మాణాలకని, సిమెంట్ రోడ్ల నిర్మాణాలకని సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను కర్ణాటక రాష్ట్రం మధుగిరి, శిర, వసికెర, రొంటువల, బడవనపల్లి తదితర ప్రాంతాలకు నందరాజనపల్లి సమీపం నుంచి గాయత్రి కాలనీ సమీపం నుంచి దాసేగౌడనపల్లి, పూలపల్లి, బొమ్మాసనపల్లి, ఇలా వివిధ ప్రాంతాల నుంచి చిన్నగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అదే కర్ణాటక రాష్ట్రంలో సంవృద్ధిగా ఇసుక ఉన్నా దోసెడు ఇసుకను తీసుకెళ్లడానికి అక్కడి ప్రజలు భయపడుతున్నారు. పోలీసులు, రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ శాఖల వారు కఠినంగా నిర్ణయాలు తీసుకోవడం మూలంగా దోసెడు ఇసుక కూడా సొంత ఇళ్ల నిరార్మణానికి కూడా కర్ణాటక రాష్ట్రంలో వాడుకునే పరిస్థితి లేదు. అందుకు బలమైన కారణ: ఇసుకను తోడితే లక్షలాది రూపాయలు పెట్టి తవ్విన బోర్లు, లక్షలాదిగా సాకిన వక్క, కొబ్బరి, పండ్ల తోటలు భూగర్భ జలాలు అడుగంటి చెట్లు ఎండిపోతాయని ఆ విధంగా కఠిన నిర్ణయాలు తసీఉకుంటున్నారు. అగళి మండలంలో సైతం గత పదేళ్ల క్రితం తీవ్ర వర్షాభావం కారణంగా సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను స్వార్థ పరులు కర్ణాటకకు తరలించడంతో వేలాది బోర్లు బావులు, వేలాది వక్క, కొబ్బరి చెట్లు పండ్ల తోటలు ఎండిపోయాయి. అలా దెబ్బతిన్న వారు ఎలా గోలాగ ఇసుక నదిలో చేరితే మళ్లీస్వార్థపరుల పాలవుతుంది. మళ్లీ భూ గర్భ జలాలు అడుగంటితే రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. అందుకే ప్రభుత్వం ఉచిత ఇసుకను క్రమ పద్ధతిలో నిబంధనలకు అనుగు ణంగా తీసుకుని వెళ్లే విధంగా విధి విధానాలను రూపొందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలో ఇళ్ల నిర్మాణాలకు, మరుగుదొడ్ల నిర్మాణాలకు, సిమెంట్‌రోడ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుకను క్రమ పద్ధతిలో ఇవ్వాల్సిందే.

జిల్లాలో 20వేల టన్నుల ధాన్యం సేకరణకు ఆదేశించండి.

సీ.ఎం.కు ప్రభుత్వ విప్ కాలవ వినతి

రాయదుర్గం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:

వెనుకబడ్డ అనంతపురం జిల్లాలో నిత్యం అనేక వత్తిళ్ల మధ్య రైతాంగం పంటలు పండిస్తోందని, మార్కెట్లో మంచి ధర లభించనప్పుడు ప్రభుత్వమే ఆదుకొంటుందన్న అన్నదాతల విశ్వాసానికి అనుగుణంగా చర్యలుండాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సీఎం చంద్రబాబును కోరారు. ధాన్యం సేకరణలో జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శుక్రవారం కాలవ ముఖ్యమంత్రికి లేఖ పంపారు. ఈ ఏడాది కనీసం 20వేల మెట్రిక: టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం రైతుల సంక్షేమం గురించి ఆలోచించే సీఎం కష్టకాలంలో వారికి మద్దతు నిలుస్తుండటం ఎంతో సంతోషకరమన్నారు. మద్దతు ధర చెల్లించి రాష్ట్రంలో ధాన్యం సేకరణకు అనుమతి ఇవ్వటమే కాక, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే సంబంధిత రైతుల బానయంకు అకౌంట్స్‌కు నేరుగా డబ్బు జమ చేస్తుండటంతో రైతన్న ల్లో హర్షాతి ంరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అయితే జిల్లాలో ఇప్పటి దాకా 7,500 మెట్రిక్ టన్ను ల ధాన్యం సేకరణకు మాత్రమే సివిల్ సప్లై అధికారులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 37, 500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేశారన్నారు. అందులో 80 శాతం రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని కనేకల్లు, బొమ్మనహాల్ మండలా ల్లోనే రైతులు పండిస్తున్నారన్నారు. రైతులందికీ ప్రయోజనం చేకూరేలా ప్రస్తుతం సేకరిస్తున్న 7,500 టన్నులతో పాటు అదనంగా మరో 12,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కాలవ కోరారు.

ప్రభుత్వ విప్ కాలవ

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మన్మోహన్‌సింగ్ - మన్మోహన్‌సింగ్ మృతిపై సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

.ప్రము